


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ శ్రీచక్ర న్యూస్ టీవీని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్, షేర్ చేయండి.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 343 | కర్నూలు | శనివారం, 27 ఏప్రిల్ 2024 | పేజీలు 08 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad




# ప్రజాస్వామ్యానికి ఎంతో శుభదినం





- సుప్రీం తీర్పుపై ప్రధాని మోడీ వెల్లడి

**పాట్నా, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి ఎంతో శు భ దినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్‌లో గత పాలకుల హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా కిందకు బీహార్ ముస్లింలను తీసుకురావాలనే యోచనలో ఉందని కూడా ప్రధాని ఆరోపించారు. రాజ్యాంగాన్ని కానీ, ప్రజాస్వామాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు ఆలా కాదు. పేదలు, నిజాయితీ ఓటర్ల బలం ఈవీఎంలు. ఆ కారణంగానే ఈవీఎంలను వదిలించుకోవాలని కాంగ్రెస్, ఆర్జేడీ ప్రయత్నాలు చేశాయి. అయితే, ఇవాళ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. పాత పద్ధతిలో బ్యాలెట్ పత్రాల ఓటింగ్‌ను వెనక్కి తెచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది' అని ప్రధాని అన్నారు. ఆ।రెతి: వీవీప్యాట్లపై పిటిషన్లను కొట్టేసిన సుప్రీం కోర్టు.. వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించవద్దని హితవు కర్ణాటక తరహాలోనే ఓబీసీ రిజర్వేషన్ పరిధిలోకి ముస్లింలను తీసుకురావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను కొల్లకొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ విషయాన్ని తాను ఎంతో బాధ్యతాయుతంగా చెబుతున్నానని వివరణ ఇచ్చారు. మతఆధారిత రిజర్వేషన్లు ఉండరాదని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మత ఆధారిత రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. కర్ణాటకలో ఓబీసీ కమ్యూనిటీని కాంగ్రెస్ వంచించిందని, ఓబీసీ జాబితాలో ఆర్థిక స్థోమతతో నిమిత్తం లేకుండా ముస్లింలను చేర్చిందని అన్నారు. దీంతో ప్రస్తుతం ఓబీసీల వాటాలోని 27 శాతం రిజర్వేషన్ ముస్లింల ఖాతాలోకి వెళ్లిపోయిందన్నారు. బీహార్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే పద్ధతి అమలు చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోందని మోదీ ఆరోపించారు.

## కొడాలి నానికి ఇవే చివరి ఎన్నికలు

- తప్పుడు అఫిడవిట్‌పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు


**గుడివాడ, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

గుడివాడ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి కొడాలి నాని.. ఇవే తనకు చివరి ఎన్నికలంటూ ఇటీవల ప్రకటించారు. అయితే కొడాలి నానికి గత ఎన్నికలే అంటే.. 2019 ఎన్నికలే చివరి ఎన్నికలు అవుతాయని టీడీపీ నేతలు శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ఎన్నికల వేళ.. కొడాలి నాని నామినేషన్ పత్రాలు సమర్పించారు. అందులో ఆయన తప్పుడు సమాచారం పొందు పరిచారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై రిటర్నింగ్ అధికారికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. కొడాలి నాని.. మున్సిపల్ కార్యాలయాన్ని క్యాంపు కార్యాలయంగా వినియోగించారంటూ ఆ ఫిర్యాదులో వారు స్పష్టం చేశారు. భవనాన్ని అద్దెకిచ్చినట్లు అధికారులు పేర్కొన్న పత్రాలను ఈ పిర్యాదు పత్రానికి టీడీపీ నేతలు జత చేశారు. నామినేషన్ పత్రాల్లో తప్పుడు సమాచారం ఇచ్చిన కొడాలి నాని నామినేషన్ తిరస్కరిం చాలని రిటర్నింగ్ అధికారికి వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అయితే తాను ఏ ప్రభుత్వ కార్యాలయాన్ని వినియోగించలేదని కొడాలి నాని సమర్పించిన అఫిడవిట్‌లో స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. అయితే దీనిపై రిటర్నింగ్ అధికారి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారని ఉత్కంఠత అయితే అటు కొడాలి నానితో పాటు ఆయన అనుచరుల్లో టెన్షన్ కొనసాగుతున్నట్లు సమాచారం. మరోవైపు నామినేషన్ దాఖలు చేసే గడువు గురువారంతోనే ముగిసింది. ఓ వేళ రిటర్నింగ్ అధికారి కొడాలి నాని అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు తప్పు అని నిర్ధారిస్తే.. ఎన్నికల బరి నుంచి కొడాలి నాని తప్పుకొక తప్పదనే ఓ చర్చ సైతం నియోజకవర్గంలో కొనసాగుతుంది. ఇక ఈ ఎన్నికల్లో కొడాలి నాని సోదరుడు కొడాలి చిన్ని సైతం నామినేషన్ దాఖలు చేశారు. ఓ వేళ కొడాలి నాని నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తొసిపుచ్చితే.. కొడాలి చిన్ని అభ్యర్థిగా ఖరారు అయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. అలా కాని పక్షంలో కొడాలి నానినే అభ్యర్థి అయితే.. కొడాలి చిన్ని.. తన నామినేషన్ ఉపసహరించుకొనున్నారనే ఓ ప్రచారం సైతం ఫ్యాన్ పార్టీలో నడుస్తుంది.

## ప్రధాని మోడీలో ఓటమి భయం

- వేదికలపై ఏడ్చినా ఆశ్చరపోనక్కర్లేదు
- దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తల పాలు చేశారు
- కాంగ్రెస్ రాగానే పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం
- కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్

**బిజాపూర్, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేందుకుకే ఆయన ప్రయత్నిస్తుంటారని విసుర్లు విసిరారు. కర్ణాటకలోని బిజాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి గత పదేళ్లలో పేద ప్రజల సొమ్ములను ఊడలాక్కున్నారని, దేశంలోని 70కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తుందని హామీ ఇచ్చారు. బిలియనీర్లకు మోదీ నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందజేస్తామని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందువల్ల ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందారని చెప్పారు. నరేంద్ర మోదీ కొద్దిమంది వ్యక్తులనే బిలియనీర్లు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలను లక్షాధికారులుగా తయారు చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల చేస్తున్న ప్రసంగాలను బట్టి ఆయన 'బెదరిపోతున్నట్లు' కనిపిస్తోందని, ఆయన వేదికపైనే విలపించవచ్చునని రాహుల్ గాంధీ ఆరోపించారు. మోడీ పేదరికం, నిరుద్యోగిత, ధరల పెరుగుదల వంటి కీలక అంశాలను బేఖాతరు చేసి వివిధ పద్ధతుల్లో 'జనందృష్టిని మళ్లిస్తున్నారు' అని కూడా రాహుల్ ఆరోపించారు. కాంగ్రెస్ దేశ సంపదను 'చొరబాటుదారులకు', 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి' పంచుతుందని ప్రధాని మోడీ లోక్‌సభ ఎన్నికల రెండవ విడతకు ముందు చెప్పారు.

## కేంద్రంలో మా మద్దతు ఉంటే ప్రభుత్వం రావాలి

- అప్పడే ఎపికి న్యాయం జరుగుతంది
- రైల్వే జోన్ కోసం 52 ఎకరాలు ఇచ్చినా అబద్ధాలా
- కేంద్రమంత్రి వ్యాఖ్యలపై బొత్స మండిపాటు

**విశాఖపట్నం, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలో రాబోయే ప్రభుత్వంపై మంత్రి బొత్ససత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మీద ఆధార పడే ప్రభుత్వం కేంద్రంలో రావాలని కోరుకుంటున్నామని మంత్రి బొత్స కామెంట్స్ చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తాము ఎపుడూ బీజేపీతో చెట్టా పట్టాలేసుకుని తిరగలేదన్నారు. రాష్ట్ర ప్రయోజన కోసం మాత్రమే బిల్లుల విషయంలో సమర్థించామన్నారు. రాజకీయ ప్రయోజనాలు కోసం కాదని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ తగ్గిస్తే... బీజేపీ కొట్టుకు పోతుందన్నారు. బీజేపీతో రాజకీయ పరమైన సంబంధాలు లేవని.. తాము ఎప్పుడూ సంఘర్షణ పడలేదని మంత్రి పేర్కొన్నారు. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపైనా విమర్శలు గుప్పించారు. షర్మిలా ఒక పార్టీ లో ఉన్నారని.. ఆ పార్టీ లైన్ ప్రకారం మాట్లాడుతున్నారని అన్నారు. విమర్శలు చేసేటప్పుడు ఆమె సంయమనం పాటించాలని సూచించారు. నిన్నటి వరకు చెల్లి... ఇప్పుడు ప్రత్యర్థి పార్టీకి నాయకురాలు అని అన్నారు. ఇక చెల్లి, అన్న సంబంధాలు ఎక్కడ ఉంటాయి? పెళ్లిళ్లకు పేరంటాళ్లలో ఉంటాయంటూ కామెంట్స్ చేశారు. అలాగే.. జగన్మోహన్ రెడ్డికి డాక్టర్ సునీత రెడ్డి ఇచ్చిన సలహాపైనా మంత్రి స్పందించారు. తలకి పెట్టుకున్న బ్యాండేజీ తీసుకోవాలా లేదా అనేది జగన్ దగ్గర ఉన్న డాక్టర్లు చూసుకుంటారన్నారు. ఆమె దూరం నుంచి సలహా ఇస్తున్నారంటూ సునీతపై విరుచుకుపడ్డారు. 'ఫోన్లో కన్సల్టెన్సీకి , చెయ్యి పట్టుకొని వైద్యం చేసే డాక్టర్లకు తేడా లేదా?' అంటూ మంత్రి బొత్స ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంపై కేంద్రమంత్రి పీయూష్ గోయిల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైల్వే జోన్ కోసం 52 ఎకరాలు ఇచ్చామని.. ఒప్పందం జరిగిందని తెలిపారు. 'మాది మాఫీయా ప్రభుత్వమా?.. చేతకాని దద్దమ్మలు మాపై విమర్శలు చేస్తున్నారు' అంటూ మండిపడ్డారు. ఎలక్ట్రోల్ బాండ్స్ అవినీతిని దేశం అంతా చూసిందని.. తమపై చౌకబారు విమర్శలు చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ బదిలీల్లో అవినీతి జరిగిందని రోజూ వార్తలు రాస్తున్నారని.. దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. పదవ తరగతి పరీక్షలలో ఒక ఆరోపణలు రాకుండా నిర్వహించామని.. .మంచి ఉత్తీర్ణత శాతం వచ్చిందన్నారు. సరైన సమాచారం లేకుండా విమర్శలు చేయడం సమజసం కాదని అన్నారు. 2014 నుంచి 2018 వరకు ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు ఉందని.. అప్పుడు ఏం సాధించారని..అప్పుడు ఒక ఇంజన్‌కు రిపేర్ వచ్చిందా? అంటూ మంత్రి బొత్స సత్యానారాయణ ఎద్దేవా చేశారు

## వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు

- పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ అసాధ్యం
- ఇవిఎలను గుడ్డిగా వ్యతిరేకించరాదు
- అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదు చేయాలి
- ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి
- సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడింగ్ పక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 7 రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఇవిఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే... అభ్యర్థుల ఖర్చులు తిరిగి ఇవ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెర్గి÷ చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.

# వైసిపిని ఇంటికి పంపబడం ఖాయం

**ఎన్నికల ప్రచారంలో పవన్ వ్యాఖ్యలు**

**అంబేద్కర్ కోనసీమ, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

వైసీపీ కి ఈ ఎన్నికల్లో చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.వైసీపీని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందన్నారు. శుక్రవారం నాడు రాజోలు నియోజకవర్గం మలికిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీలో ఎక్కడ చూసినా మార్పు కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారబోతోందని జోస్యం చెప్పారు.రైతులకు నీరందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ చర్యల వల్ల రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారని పవన్ అన్నారు. తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని కోనసీమ రైతులకు మాటిచ్చారు. తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రూ.200కోట్లు సంపాదిస్తేనే రూ.70 కోట్లు ట్యాక్స్ కట్టగలనని వివరించారు. తనకు రాజకీయాల్లో డబ్బు సంపాదన అవసరం లేదని పవన్ స్పష్టం చేశారు. మీ కష్టాల్ని తీర్చడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకొచ్చారు. తన మీద నమ్మకంతో రాపాక వరప్రసాద్‌ని గత ఎన్నికల్లో గెలిపిస్తే పార్టీకి నమ్మించి ద్రోహం చేశారని విరుచుకుపడ్డారు. ఆయన ఐదు ఎకరాల్లో ఇళ్లు కట్టుకున్నారన్నారు. రైతుల కష్టాలను రాపాక వరప్రసాద్ తీర్చలేదని మండిపడ్డారు. డ్రైవర్‌ను చంపి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేశారన్నారు. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన అనంతబాబుపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం జగన్‌పై విజయవాడ ఎన్నికల ప్రచారంలో చిన్న గులకరాయి పడితేనే ఓ యువకుడిపై కేసుపెట్టారని దుయ్యబట్టారు. అంతర్వేది రథాన్ని కాల్చేస్తే నిందితులను ఎందుకు పట్టుకోలేదని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.



## వివేకా హత్య కేసును అడ్డుకుంటున్న జగన్

- **ముద్దాయికే టిక్కెట్ ఇవ్వడమే నిదర్శనం: కనకమేడల**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఒక రహస్యం చెప్పారని, రాజశేఖర్ రెడ్డి పేరును సీబీఐ చార్జ్ షీట్ లో ఇరికించింది జగన్మోహన్ రెడ్డేనని షర్మిల చెప్పారని తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ ఎంపీ కనకమెడల రవీంద్ర కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వివేక హత్య కేసు విచారణ జరగకుండా సీబీఐ అధికారులను బెదరిస్తున్నారని, సీఎం జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. హత్య కేసులో ముద్దాయికి ఎంపీ టికెట్ ఇచ్చారని విమర్శించారు. వివేక హత్య కేసు విచారణను ముఖ్యమంత్రే అడ్డుకుంటున్నారంటే ఇంతకన్నా ఆధారాలు ఇంకా ఎం కావాలని కనకమేడల రవీంద్ర కుమార్ అన్నారు. ఎవరి పాత్రను కప్పిపుచ్చడం కొరకు ముద్దాయిలను జగన్ కాపాడుతున్నారని ప్రశ్నించారు. అవినాష్ రెడ్డి వివేక కేసులో నిందితుడని.. ఆయనను కాపాడాలని జగన్ చూస్తున్నారని అన్నారు. వివేక సతీమణి సౌభాగ్యమ్మ జగన్‌కు లేఖ రాశారని, ఆయినా జగన్ మనసు కరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం జగన్ నైతిక బాధ్యత వహించి సీఎం పదవి నుంచి తప్పుకోవాలన్నారు. లేదా వివేకను హత్య చేసిన వారిని, కుట్రదారులను శిక్షించాలని కనకమెడల రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. స్వర్గీయ వైఎస్ వివేకానంద రెడ్డి సతీమణి సౌభాగ్యమ్మ.. సీఎం జగన్‌కు బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో సంచలన విషయాలు పేర్కొన్నారు సౌభాగ్యమ్మ. తండ్రిని కోల్పోయిన సునీతఎంత మనోవేదనకు గురయ్యారో ఈ లేఖలో పేర్కొన్నారు. అంతేకాదు.. కుటుంబ సభ్యులే ఈ హత్యకు కారణమవడం తమను చాలా బాధించిందని సౌభాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

## వైకాపాలో ఉత్కంఠకు తెర

- **కొడాలి నాని, బుగ్గనలకు ఊరట**
- **నామినేషన్లను ఆమోదించిన అధికారులు**

**అమరావతి, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

గుడివాడ, డోన్ వైకాపా అభ్యర్థుల నామినేషన్లను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆమోదించారు. కృష్ణా జిల్లా గుడివాడ అసెంబ్లీ వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి కొడాలి నాని నామినేషన్‌పై వివాదం ఏర్పడింది. నామినేషన్ పత్రాల్లో తప్పుడు సమాచారం చేర్చారంటూ రిటర్నింగ్ అధికారికి తెదేపా నేతలు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్యాలయాన్ని క్యాంపు కార్యాలయంగా వినియోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. భవనాన్ని అద్దెకిచ్చినట్లు అధికారులు పేర్కొన్న పత్రాలను దీనికి జత చేశారు. తప్పుడు సమాచారమిచ్చిన నాని నామినేషన్‌ను తిరస్కరించాలని కోరారు. కొడాలి నామినేషన్‌పై సాయంత్రం వరకు ఉత్కంఠ నెలకొంది. చివరికి, నామినేషన్‌ను ఆమోదించినట్టు ఆర్వో తెలపడంతో వైకాపా నేతలు ఊపిరిపీల్చుకున్నారు. నంద్యాల జిల్లా డోన్ వైకాపా అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల అఫిడవిట్‌పై తెదేపా అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఆస్తుల వివరాలు పూర్తిగా వెల్లడించలేదని, నామినేషన్ పత్రంలో కొన్ని కాలమ్స్ భర్తీ చేయలేదని ఫిర్యాదు చేశారు. దీంతో బుగ్గన నామినేషన్ ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారు. తర్జన భర్జన అనంతరం సాయంత్రానికి నామినేషన్ ఆమోదించారు. ఈ క్రమంలో డోన్ నియోజకవర్గం నుంచి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి దాఖలు చేసిన నామినేషన్‌పై ఉత్కంఠ వీడింది. నామినేషన్ పత్రంలో ఆస్తుల వివరాలు పొందుపరచలేదంటూ అందిన ఫిర్యాదు మేరకు పెండింగ్‌లో పెట్టినట్టు వార్తలు వచ్చినప్పటికీ.. బుగ్గన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమోదించారు. నామినేషన్ పత్రంలో ఆస్తుల వివరాలు పొందుపర్చలేదని, కొన్ని కాలమ్స్ పూర్తి చేయలేదని టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో సాయంత్రం 5 గంటలలోగా సమాధానం ఇవ్వాలని బుగ్గన న్యాయవాదులకు ఆర్వో నోటీసులు జారీ చేశారు.బుగ్గన లాయర్లు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందిన ఆర్వో చివరి నిమిషంలో నామినేషన్‌ను ఆమోదించారు. అయితే తమకు తెలియజేయకుండా నిబంధనలకు విరుద్ధంగా మంత్రి బుగ్గన నామినేషన్‌ను ఎన్నికల అధికారి ఆమోదించారని కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అడ్వకేట్స్ ఆరోపించారు.

## మల్కాజిగిరిలో గెలుపు నీదే

**మల్కాజిగిరి, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఈసారి మల్కాజ్ గిరిలో ఈటల రాజేందర్ గెలుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో జరిగిన ఒక కార్యక్రమం లో ఈ ఆసక్తికర పరిణామం జరిగింది. అదే ఫంక్షన్ కు మల్కాజ్ గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కూడా హాజరయ్యారు. అలా ఆ ఫంక్షన్ లో మల్లారెడ్డి, ఈటల రాజేందర్ కలుసుకున్నారు. ఆప్యాయంగా ఒకరితో మరొకరు ఫోటో దిగారు. అడిగి మరీ ఈటలతో ఫోటో దిగారు.. మల్లారెడ్డి. మల్కాజ్ గిరిలో ఈసారి నువ్వే గెలుస్తున్నవ్ అన్నా.. అంటూ మాట్లాడారు. 'మల్కాజిగిరిలో ఇంకెవరు గెలుస్తారు. నువ్వే గెలుస్తున్నవ్' అంటూ ఈటల రాజేందర్ ను గట్టిగా హత్తుకున్నారు. ఈ పరిణామం బీఆర్ఎస్ వర్గాలను షాక్ కు గురి చేసినట్లు అయింది. ఓవైపు పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు కోసం బీఆర్ఎస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఉంది. స్వయంగా కేసీఆర్ రంగంలోకి దిగి రోడ్ షోల ద్వారా జనాల్లోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్ అత్యధిక ఓట్లు సాధించుకోవడం కోసం కష్టపడుతుంటే.. ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈటల రాజేందర్ తో ఇలా వ్యవహరించడం చర్చనీయాంశం అవుతోంది. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలోనే మల్లారెడ్డి, ఆయన అల్లుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మల్కాజ్ గిరిలో మొతం ఏడు సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంది. అలాంటి చోట బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుస్తారని స్వయంగా మల్లారెడ్డి బహిరంగంగా ప్రకటించడం చర్చనీయాంశమైంది.

## ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరు చేర్పించిందే జగన్

- **పొన్నవోలుతో ఛార్జిషీటు వేయించింది నిజం కాదా**
- **వైఎస్ వ్యతిరేకులంతా జగన్ వెన్నంటే ఉన్నారు**
- **వైఎస్‌ను తిట్టిన వారే ఇప్పుడు నీకు చెల్లెమ్మలు**
- **మరోమారు ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల**

**విజయవాడ, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరు చేర్పించింది మా అన్న జగన్ మోహన్ రెడ్డేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సంచలన ప్రకటన చేశారు. తన తండ్రి పేరును స్వార్థం కోసం ఇరికించారని అన్నారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ పై జగన్ ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. తాజాగా పులివెందులలో నామినేషన్ వేసిన సభలోనూ చనిపోయిన వైఎస్ఆర్ పేరును సోనియా చార్జిషీటులో పెట్టించారని జగన్ ఆరోపించారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచార సభల్లో కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే వైఎస్ పేరును చార్జ్ షీట్ లో చేర్చలేదు .. ఇవ్వాళ అసలు విషయాలు చెప్తున్నానన్నారు. చేర్పించింది జగన్ మోహన్ రెడ్డి లాయర్ అని షర్మిల బాణం వేశారు. కేసు నుంచి జగన్ ను బయట పడేసేందుకు దివంగత వైఎస్ పేరును చార్జిషీట్ లో చేర్పించాడన్నారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి అనే లాయర్ తో హై కోర్టులో చేర్పించాడని.. పిటీషన్ వేసి మరి చేర్పించాడని ఆరోపించారు. ప్రతిఫలంగా అదే సుధాకర్ రెడ్డికి అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చాడని షర్మిల గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ పిటిషన్ వేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఏ ఏజీగా ఉన్నారు. ఇది వాస్తవం కాదా జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. చూసుకుంటూ రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేది జగన్ రెడ్డినేనన్నారు.మక్కీకి మక్కీ చదివేది జగన్ రెడ్డేనని మండిపడ్డారు. నేను వైఎస్ఆర్ బిడ్డను..నాకు మోకరిల్లె అవసరం లేదన్నారు. మీ కుక్క బిస్కెట్లు తిని ఎంతో మంది నాపై తప్పుడు ప్రచారం చేసినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. బీజేపీ దగ్గర మోకరిల్లింది మీరు.. మోడీకి దత్తత పుత్రుడు జగన్ రెడ్డన్నారు. జగన్ రెడ్డి వైఎస్ వారసుడు కాదు...మోడీ వారసుడన్నారు. క్రైస్తవులను చంపుతుంటే మోడికి మద్దతు పలికాడన్నారు. అయ్యా మీకు ఇవ్వాళ బందువులు ఎవరు అని ప్రశ్నించారు. మీకోసం పరితపించిన వాళ్ళు ఇవ్వాళ మీ వెనకా ముందు ఉన్నారో చూస్కోండి అని సలహా ఇచ్చారు. జగన్ రెడ్డితో చెల్లెల్లు ఎవరు లేరు.. వైఎస్‌ను తిట్టిన రోజా,రజినీ ఇప్పుడు జగన్ కి చెల్లెల్లు ..అసెంబ్లీ వేదికగా వైఎస్‌ను తిట్టిన వాళ్ళు ఈయనకు బంధువులు అని ఎద్దేవా చేశారు. మమ్మల్ని తిట్టిపోసే మీరు ఆలోచన చేసుకోవాలని షర్మిల సూచించారు. సౌభాగ్యమ్మ లెటర్ రాస్తే కనీసం స్పందన లేదన్నారు. హంతకులను రక్షిస్తూ వాళ్ళకే ఎంపీ టిక్కెట్లు ఇచ్చారన్నా?. వివేకా ప్రజా నాయకుడు అని గానీ ...వైఎస్‌కి తమ్ముడు అని ఎందుకు చెప్పలేదని ఆమె ప్రశ్నించారు. సంక్రాంతి వచ్చినప్పుడల్లా జాబ్ క్యాలెండర్ అన్నారని, ఏమైందని, ఐదు సంక్రాంతిలొచ్చాయని, కానీ జాబ్ క్యాలెండర్ రాలేదు కానీ కోడిపందేలు జరిగాయని ఎద్దేవా చేశారు. ఐదు సంవత్సరాలు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇప్పుడు మేల్కొంటారా .. కుంభకర్ణుడైనా ఆరు నెలలకు లేస్తారని, జగన్ ప్రభుత్వం ఎందుకు మేల్కోలేదని షర్మల విమర్శలు గుప్పించారు. మూడు రాజధానులన్నారని, ఒక్కటీ లేకుండా చేశారని, ఎపి రాజధాని ఏదంటే చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారని, మీ చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని సరైన వ్యక్తికి వేయాలని, జగన్‌ను నమ్మి గెలిపిస్తే నట్టేట ముంచుతారని షర్మిల విమర్శించారు. జగన్ పాలనలో రైతులంతా అప్పులపాలయ్యారని, రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అన్నారని, ఏమైందని, ఒక్క ఏడాదైనా రైతుల కోసం రూ.3 వేల కోట్ల పక్కన పెట్టారా? అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. పూర్తి మద్యపాన నిషేధమన్నారని, సర్కారే మద్యం అమ్ముతోందని, నాసిరకం మద్యం తాగి కిడ్నీలు పాడైపోయి చనిపోతున్నారని, బటన్ నొక్కితే వచ్చేది వంద రూపాయిలు కానీ జగన్ లాక్కుంటుంది వెయ్యి రూపాయలు అని ఆమె మండిపడ్డారు.

### మందా జగన్నాధం నామినేషన్ తిరస్కరణ

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన మాజీ ఎంపీ మందా జగన్నాధంకు షాక్ తగిలింది. ఆయన దాఖలు చేసిన నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. పార్టీ బీఫామ్ సమర్పించకపోవడంతో నామినేషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. జగన్నాధం బీఎస్పీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. అయితే, ఆయన బీఫామ్ ఇవ్వకపోవడంతో నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో నాలుగో విడుతలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. గురువారంతో నామినేషన్ల స్వీకరణ ముగిసిన విషయం తెలిసిందే. శుక్రవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ క్రమంలో అభ్యర్థుల నామినేషన్లను అధికారులు పరిశీలించారు. ఈ నెల 29 వరకు నామినేషన్ల విత్‌డ్రాకు చివరి తేదీ కాగా.. మే 13న ఎన్నికలు.. జూన్ 4న ఫలితాలను

## రాజకీయ లబ్ధికోసం షర్మిల బురద

- **వైఎస్‌పై కేసు వేసిందే ఆనాటి ఎమ్మెల్యే శంకర్ రావు**
- **తానే ఒంటరిగా వైఎస్ పక్షాన పోరాడాను**
- **షర్మిల వ్యాఖ్యలపై పొన్నవోలు ఆవేదన**

**విజయవాడ,ఏప్రిల్ 26(ఆర్ఎన్ఎ):**

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ లబ్ది కోసం తనపై అసత్య ఆరోపణలు చేశారని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి అన్నారు. షర్మిల పచ్చి అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. తన వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగేలా ఆమె మాట్లాడారని విమర్శించారు. ఈ మేరకు తనపై షర్మిల చేసిన ఆరోపణలపై పొన్నవోలు స్పందిస్తూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్రావు వల్లే వైఎస్సార్ పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చారని గుర్తు చేశారు. వైఎస్సార్‌పై ఆరోపణలు చేస్తూ శంకర్రావు హైకోర్టుకు లేఖ రాశారని ప్రస్తావించారు. దీనిపై హైకోర్టు విచారణకు ఆదేశించిందని తెలిపారు. టీడీపీ నేతల ఎర్రన్నాయుడు ఈ కేసులో ఇంప్లీడ్ అయ్యారని పేర్కొన్నారు. 2011 ఆగస్టు 17న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్ పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చారని తెలిపారు. వైఎస్సార్‌ను ఆనాడే ముద్దాయిని చేసింది నిజం కాదా.. అని ప్రశ్నించారు. మహానుభావుడైన వైఎస్సార్ మీద ఆరోపణలు చేస్తుంటే. అన్యాయంగా కేసులలో ఇరికిస్తుంటే అన్యాయమని భావించాను. అందుకే కేసులు వేశాను. అంతేగానీ నాతో ఎవరూ కేసులు వేయించలేదు. ఆ సంగతి తెలుసుకొని షర్మిల మాట్లాడాలి. 2011 డిసెంబరులో నేను కేసు వేసే నాటికి కనీసం జగన్‌ను చూడనేలేదు. వైఎస్ఆర్ మీద కాంగ్రెస్ కేసు పెట్టటం భరించలేక నేను కేసు వేశాను. అప్పటి జీవోలకు, జగన్‌కు ఏం సంబంధం ఉందన్నారు. వైఎస్సార్‌ను అన్యాయంగా కేసులో ఇరికించారనే బాధతో నేను బయటకు వచ్చాను. ఆయన మీద కేసు పెట్టటం అన్యాయమని నేను వాదించాను. వేరే 14 మందిని బాధ్యులుగా చేయాలని మాత్రమే కేసు వేశాను. ఆ కాపీలను పంపిస్తా, షర్మిల చదువుకుంటే వాస్తవాలు తెలుస్తాయి. ఆమె చెప్పినట్టు నేనే వైఎస్సార్ మీద కేసు వేస్తే ఏ శిక్షకైనా సిద్ధమే. సీబీఐ, కాంగ్రెస్ కలిసే వైఎస్ఆర్‌ను ఇరికించారు. ఇది నేను నిరూపించటానికి సిద్ధం. వైఎస్సార్‌ను వేధించిన వారికి ఎదురొడ్డి నేను పోరాటం చేశా. అలాంటి నన్ను అభినందించాల్సిందిపోయి నాపై ఆరోపణలు చేయటం ఏంటి?. షర్మిల అలవోకగా అబద్దాలు చెబుతున్నారు. చంద్రబాబు మాట్లాడిన మాటలు, భాషనే షర్మిల మాట్లాడారు. మీ రాజకీయాలు ఎలాగైనా చేసుకోండి, కానీ నాపేరు ప్రస్తావించవద్దు. ఈ దుర్మార్గపు క్రీడలో తనను లాగడం దారుణం. మీ తండ్రి కోసం పోరాడినందుకు నాకు మీరు ఇచ్చే గౌరవం ఇదా? మీ రాజకీయ యుద్ధం కోసం నన్ను లాగడమేంటి?' అంటూ ఏఏజీ పొన్నవోలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తునిలో టిడిపికి భారీ షాక్

- **యనమల తమ్ముడు కృష్ణుడు రాజీనామా**

**కాకినాడ,ఏప్రిల్ 26(ఆర్ఎన్ఎ):**

ఏపీలో ఎన్నికల వేళ టీడీపీకి ఊహించని షాక్ తగిలింది. తుని నియోజకవర్గంలో టీడీపీకి ఎదురుదెబ్బ తగిలింది. యనమల కృష్ణుడు.. టీడీపీకి రాజనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక, ఇటీవలి కాలంలో యనమల సోదరుల మధ్య విభేదాలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. కాగా, తునిలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. గత నలభై ఏళ్లుగా అన్న యనమల రామకృష్ణుడికి నమ్మకంగా ఉన్న తమ్ముడు యనమల కృష్ణుడు టీడీపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక, తునిలో రామకృష్ణుడు ఆరుసార్లు గెలవడానికి కృష్ణుడే కీలక పాత్ర పోషించాడు. అయితే, 2014, 2019 ఎన్నికల్లో యనమల కృష్ణుడు ఓడిపోవడంతో అసలు కథ మొదలైంది. యనమల కృష్ణుడి స్థానంలో తన కుమార్తెకు రామకృష్ణుడు ఎన్నికల బరిలోకి దింపారు. చంద్రబాబుతో సంప్రదింపులు జరిపి తన కుమార్తె దివ్యకు సీటు వచ్చేలా రాజకీయం నడిపారు. ఈ క్రమంలో యనమల కృష్ణుడిని ఆయన దూరం పెట్టారు. దీంతో, యనమల సోదరుల మధ్య విభేదాలు చోటుచేసుకున్నాయి. అయితే, ఈసారి జరిగే ఎన్నికల కోసం కృష్ణుడు ప్రణాళికలు చేసుకున్నప్పటికీ టికెట్ దక్కకపోవడంతో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఇదే సమయంలో తన కుమార్తె దివ్యను ఎలాగైనా గెలిపించే చర్యల్లో భాగంగా రామకృష్ణుడు పార్టీలోకి ఇతరులను కలుపుకుని వెళ్లే చర్యలు చేపట్టారే కానీ సొంత సోదరుడు కృష్ణుడును బుజ్జగించే చర్యలు తీసుకోలేదు. ఆయనతో మాట్లాడలేదు. దీంతో, ఆయన మరింత మనస్థాపానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో టీడీపీకి రాజీనామా చేస్తున్నారనే చర్చ నడుస్తోంది.

# క్రీడా నైపుణ్యాలతోనే ప్రతిభను చాటవచ్చు





- కర్నూలు సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా ప్రతిభ పాటవాలను చూపినప్పుడే ఉత్తమ క్రీడాకారులుగా రాణించవచ్చని కర్నూలు సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని అవుట్డోర్ స్టేడియంలో ఉన్న స్కేటింగ్ రింక్ నందు జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనపరచిన స్కేటింగ్ క్రీడాకారులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సమివుద్దీన్ ముజమ్మిల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా స్కేటింగ్ సంఘం అధ్యక్షుడు ఎస్. సుధాకర్ గౌడ్, జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు పి. సునీల్ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను స్కేటింగ్ శిక్షణ వైపు పంపడం అభినందనీయమన్నారు. తాము చదువుకున్న రోజుల్లో స్కేటింగ్ క్రీడకు మంచి ఆదరణ ఉందని ఓ సినిమాను సైతం స్కేటింగ్ బేస్ చేసుకొని రావడం జరిగిందని గుర్తు చేశారు. ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సమివుద్దీన్ ముజమ్మిల్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రమ శిక్షణ, అంకితభావంతో సాధన చేస్తేనే స్కేటింగ్ క్రీడలో రాణించవచ్చున్నారు. అంతర్జాతీయ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని స్కేటింగ్ క్రీడాకారులు రాణించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం అతిథులు క్రీడాకారులకు ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ సంఘం సహాయక కార్యదర్శి పుణిత చౌదరి, చావ అనూష , కొశాధికారి అబుబాకర్, స్కేటింగ్ సంఘం ప్రతినిధులు అవినాష్ శెట్టి, డా. చరణ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన డీఐజీ ఉమేష్ కుమార్



**మంత్రాలయం, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ ను పోలీసు అబ్జర్వర్, డీఐజీ ఉమేష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో,స్థానిక పరిమళ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం ల భద్రత దృష్ట్యా డీఐజీ ఉమేష్ కుమార్ ఆరా తీశారు. స్థానిక పోలీసు సిబ్బంది ఎన్నికల స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ ఎరిషావలి, ఎస్సై గోపీనాథ్, మాధవరం ఎస్సై కృష్ణమూర్తి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ అంటేనే అభివృద్ధి

**ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, 26 (శ్రీచక్ర) :**

అభివృద్ధి అంటేనే వైసీపీ ప్రభుత్వం అని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని స్వగ్రామమైన రాంపురం లో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే తో పాటు , వైస్సార్సీపీ నియోజకవర్గ యువ నాయకురాలు ప్రియాంక రెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎంపీగా బీవై రామయ్య ను, ఎమ్మెల్యే గా వై. బాలనాగిరెడ్డి అయిన నన్ను గెలిపించాలని కోరారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలన





- సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- పకడ్బందీగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేసిన జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్

**కర్నూలు, ఏప్రిల్ 26(శ్రీచక్ర):**

ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్నూల్ జిల్లా ఎస్పీజి. కృష్ణ కాంత్ కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని ఆర్. కొంతలపాడు, తొలిశాపురం సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. పోలీంగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టాల్సిన భద్రత చర్యల గురించి జిల్లా ఎస్పీ ఆరా తీశారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కర్నూలు నియోజక వర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గాడి అరుణ్ కుమార్ నామినేషన్ పరిశీలన తర్వాత అభ్యర్థిగా ధ్రువీకరింపబడ్డాడు



**కర్నూల్ ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అరుణ్ కుమార్ దాఖలు చేసిన నామినేషన్ సెట్లు ఆమోదయోగ్యంగా ఉందని, బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి అర్హత సాధించాడని రిటర్నింగ్ ఆఫీసర్ అంగీకరించినట్లు తెలిపారు. ఇక ఎన్నికల బరిలో యథావిధిగా కొనసాగుతాడు కర్నూల్ నియోజకవర్గాన్నిలి %దీూా% ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఏనుగు గుర్తుకు ఓటు వేసి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని కర్నూల్ నియోజకవర్గం ప్రజలని కోరడం జరిగింది కార్యక్రమానికి అసెంబ్లీ అధ్యక్షులు మధుకర్, సాదిక్ అలీ కర్నూల్ సిటీ అధ్యక్షులులిప్రదీప్లిరాజ్ కుమార్ అంబేడ్కర్ సీనియర్ నాయకులు చంద్రమౌళి, శీతల్,కేశన్న,లి రామాంజనేయులు, డేవిడ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థి ఇంతియాజ్‌కు బ్రాహ్మణ కార్పొరేషన్ నాయకుల సంపూర్ణ మద్దతు





**కర్నూలు, ఏప్రిల్ 26(శ్రీచక్ర) :**

వైసీపీ పార్టీ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఏ యం డి. ఇంతియాజ్ కు, వైసీపీ పార్టీ కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని దేవాదాయ,ధర్మాదాయశాఖ ప్రభుత్వ సలహాదారు జ్వాలపురం శ్రీకాంత్, బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కామేశ్వరరావు, బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లుమంగళంపల్లి అంజిబాబు, సాయినాథ్ లు తెలిపారు. శుక్రవారం వైసీపీ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లాడారు. అగ్ర కులాలలో ఉన్న పేదలను వైసీపీ ప్రభుత్వం గుర్తించిందని, ముఖ్య మంత్రి జగన్ మోహనరెడ్డి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పేద బ్రాహ్మణుల అభివృద్ధికి సహకరించారాని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలోచంద్రబాబు ఒక్క డైరెక్టర్ పదవి కూడా ఇవ్వలేదని అన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్ లు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. కావున జిల్లాలో అందరూ వైసీపీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేద బ్రాహ్మణులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి డైరెక్టర్ పదవులిచ్చి గౌరవించరన్నారు. వారి సంపూర్ణ మద్దత్తు లభించడంమంచి శుభపరిణామం అన్నారు. అని వర్గాల ప్రజల మద్దతుతో మా నాయకుడు జగన్మోహనరెడ్డి వై నాట్ 175 సాధించి తీరుతా మన్నారు. కర్నూలు జిల్లాలో రూ. 2.75 కోట్లు నిధులతో దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామన్నారు.జిల్లా అధ్యక్షుడు నాగులవరం రాజశేఖరరావు, అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ సాయి, 51 వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ కృష్ణకాంత్ శర్మ, మేఘన సుబ్రమణ్యప్రసాదు, రంగనాథ్ శర్మ తదితర బ్రహ్మణ పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాలు దాడులు మితిమీరాయి: ఆర్ఎస్పీ

**నాగర్ కర్నూల్ :**

కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ గూండాలు బీఆర్ఎస్ నాయకులపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం చిన్న కారుపాములకు చెందిన బీఆర్ఎస్ నాయకులు వేమిరెడ్డి జగదీష్ రెడ్డిపై కర్రలతో పాశవికంగా దాడి చేయడంపై ఆయన స్పందించారు. దీనిపై బాధితునితో కలిసి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పాలనలో సామాన్యులకు రక్షణ లేదని విమర్శించారు. కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అరాచకాలకు అడ్డు, అదుపు లేకుండా పోతున్నాయని మండిపడ్డారు. నిందితులను పోలీసులు తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడులకు ఎవరు భయపడొద్దన్న ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

- బిసిలంతా ఏకమై బాలనాగిరెడ్డిని ఓడిస్తాం
- సుంకేశ్వరి టీడీపీ కార్యకర్తలు



**మంత్రాలయం, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామం కురువ సామజిక వర్గానికి చెందిన 35 కుటుంబాల వైసీపీ కార్యకర్తలు శుక్రవారం టీడీపీలోకి చేరారు. కురువ కీటప్ప,చెవిటి మల్లయ్య,లింగప్ప,తాయప్ప, వినోద్,నర్సిరెడ్డి, ఒంటె రామాంజి,గోరువ నాగరాజు, అబ్బిలి దేవరానగప్ప, ఒంటె నాగిరెడ్డి, గోరువ బీరప్ప, అబ్బిలి రాజు,గడ్ల వీరేంద్ర, కుమ్మరి మునెప్ప,పోతుల వీరయ్య, పొగాకుల మల్లయ్యకు ఉమ్మడి తెదేపాఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ .రాఘవేంద్రరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిసిల ను చులకన చేసి మాట్లాడిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డికి బిసిల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూర్ కె మల్లికార్జున , సుంకేశ్వరి గ్రామ కె.నాగిరెడ్డి, కె.నర్సప్ప,గడ్ల లింగప్ప, కె. అయ్యప్ప,దిన్నే బీరప్ప,యూనిట్ ఇంచార్జి బీరప్ప,అబ్బిలి బీరప్ప, కె.నరసింహా,కె.పెద్ద రాఘప్ప,కె. బీరప్ప జనసేన నాయకులు నర్సారెడ్డి,నాగరాజు,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ పాలనకు చరమ గీతం పాడండి





**పెద్దకడబూరు, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గంలో రాంపురం రెడ్డి సోదరుల కుటుంబ పాలనకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో చరమ గీతం పాడాలని మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరుపున టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న పెద్దకడబూరు మండలంలోని జాలవాడి గ్రామంలో గ్రామ అధ్యక్షులు ముక్కన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గానికి 15 ఏళ్లు ఎమ్మెల్యే పని చేసిన బాలనాగిరెడ్డి ఏ ఒక్క శాశ్వత పని చేయలేదని, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. కేవలం నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు విభజించుకొని దోచుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇసుక, మద్యం, భూ దందాలతో కోట్లకు పడగలెత్తారని విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే దోపిడీకి, వైసీపీ అరాచక పాలనకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 2019 ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి సీఎం గద్దె నెక్కిన జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ ఓటర్లు అధికంగా ఉండడంతో టీడీపీ అధినేత చంద్రబాబు బీసీలకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, బీసీలందరూ ఐక్యమై మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రాఘవేంద్రరెడ్డికి, ఎంపీగా కురువ నాగరాజుకు రెండు సైకిల్ గుర్తుపై వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలారి అంజీ, యంకన్న, కంబగిరి, వీరేష్, రంగస్వామి, చిన్నన్న, బుల్లేప్ప, కర్రెన్న, గణేష్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ సుశమీంద్ర తీర్థుల ఆరాధన











**మంత్రాలయం, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీ సుశమీంద్రతీర్థులు ఆరాధన వేడుకలు వైభవంగా జరిగాయి. శుక్రవారం పీఠాధిపతులు సుభదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో సుశమీంద్రతీర్థుల బృందావనన్నికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు.అనంతరం శ్రీ సుశమీంద్రతీర్థుల చిత్రపటాన్ని స్వర్ణరథం పై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ భాజా భజంత్రీలు, భక్తుల హర్షధ్వానాలు మధ్య వైభవంగా ఊరేగించారు. అంతకు ముందు శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనన్నికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. సంస్థాన పూజల్లో భాగంగా మూల రామదేవతలకు అభిషేకాలు చేసి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ:- శ్రీ సుశమీంద్రతీర్థుల ఆరాధన మహోత్సవాల సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి టిటిడి డిప్యూటీ ఈఓ లోక్ నాథ్ శ్రీవారి వస్త్రాలను తీసుకువచ్చారు. వారికి మఠం అధికారులు మఠం ముఖద్వారం దగ్గర శ్రీ మఠం వరకు స్వాగతం పలికారు. పట్టువస్త్రాలను పీఠాధిపతులకు అందజేశారు.పట్టువస్త్రాలు శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనం దగ్గర నుంచి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ స్వామీజీ శ్రీ సుశమీంద్ర తీర్థ మూల బృందావనానికి శ్రీవారి వస్త్రాలను సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పతి అవార్డు గ్రహీత పండిత కేసరి రాజా యస్ గిరియ్యాచారులు , మఠంఏఏఓ మాధవశెట్టి , మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సహయ మేనేజర్ ఐపి నరసింహ స్వామి, పిఆర్వో హెూనళ్ళి వ్యాసరాజాచార్ , మఠం సిబ్బంది , భక్తులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీలను రాష్ట్రం నుంచి తరిమేసిన ఘనత వైసీపీదే





- కర్నూలుకు చేరుకున్న నిరుద్యోగ చైతన్య యాత్ర
- కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

**కర్నూలు, ఏప్రిల్ 26(శ్రీచక్ర):**

పారిశ్రామికవేత్తలను తరిమేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు నిరుద్యోగ యువత చేపట్టిన యాత్ర కర్నూలుకు చేరుకుంది. ఈ సందర్భంగా యువకులు నగరంలోని గుమ్మజ్ ప్రాంతంలో టీజీ భరత్‌ను కలిసి మద్దతు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నగరంలోని నిరుద్యోగ చైతన్య యాత్ర కరపత్రాలను యువకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో చెప్పుకోదగ్గ ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు సరైన ప్రోత్సాహం అందించలేదని మండిపడ్డారు. వేలాది మందికి ఉపాధి కల్పించిన అమరరాజా కంపెనీని రాష్ట్రం నుంచి తరిమేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరరాజా వంటి పెద్ద పెద్ద కంపెనీలను ఆహ్వానించేందుకు రాష్ట్రాలు ప్రత్యేక రాయితీ ఇస్తాయని.. కానీ ఏపీలో మాత్రం పారిశ్రామికవేత్తలకు సహకారం ఉండదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం ఎక్కువైందన్నారు. ప్రతీ యేటా జాబ్ క్యాలెండర్ అని చెప్పిన ముఖ్యమంత్రి.. ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఏపీలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని అన్నారు. సంపద ఎలా సృష్టించాలో చంద్రబాబుకు బాగా తెలుసని అన్నారు. ఆయన ముందు చూపు వల్లే నేడు హైదరాబాద్ ప్రపంచపటంలో నిలిచిపోయిందని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని అన్నారు. పారిశ్రామికవేత్తగా తనకు ఉన్న అనుభవంతో కంపెనీలు తీసుకువచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా యువత గ్రహించి మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని టీజీ భరత్ కోరారు.

# జోహారాపురంలో మౌళిక సదుపాయల కల్పనకు కృషి





**కర్నూలు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి ఎం. శ్రీహర్ష**

**కర్నూలు స్పోర్ట్స్ , ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

జోహారాపురంలో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని కర్నూలు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి ఎం. శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం నగరంలోని జోహారాపురంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ ప్రాంతం నగర శివారులో ఉండడంతో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# క్రీడా నైపుణ్యాలతోనే ప్రతిభను చాటవచ్చు





- కర్నూలు సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా ప్రతిభ పాటవాలను చూపినప్పుడే ఉత్తమ క్రీడాకారులుగా రాణించవచ్చని కర్నూలు సర్వజన వైద్యశాల డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని అవుట్డోర్ స్టేడియంలో ఉన్న స్కేటింగ్ రింక్ నందు జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనపరచిన స్కేటింగ్ క్రీడాకారులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సమివుద్దీన్ ముజమ్మిల్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా స్కేటింగ్ సంఘం అధ్యక్షుడు ఎస్. సుధాకర్ గౌడ్, జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు పి. సునీల్ కుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను స్కేటింగ్ శిక్షణ వైపు పంపడం అభినందనీయమన్నారు. తాము చదువుకున్న రోజుల్లో స్కేటింగ్ క్రీడకు మంచి ఆదరణ ఉందని ఓ సినిమాను సైతం స్కేటింగ్ బేస్ చేసుకొని రావడం జరిగిందని గుర్తు చేశారు. ఉస్మానియా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సమివుద్దీన్ ముజమ్మిల్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రమ శిక్షణ, అంకితభావంతో సాధన చేస్తేనే స్కేటింగ్ క్రీడలో రాణించవచ్చన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని స్కేటింగ్ క్రీడాకారులు రాణించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం అతిథులు క్రీడాకారులకు ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ సంఘం సహాయక కార్యదర్శి పుణిత చౌదరి, చావ అనూష, కోశాధికారి అబుబాకర్, స్కేటింగ్ సంఘం ప్రతినిధులు అవినాష్ శెట్టి, డా. చరణ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి తెలుగుదేశం

- చంచల బాబు యాదవ్ ను ఘన స్వాగతం పలికిన ప్రజలు స్థానిక నేతలు



**ఉదయగిరి, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలం లోని అప్పసముద్రం గ్రామంలో మసీదు పల్లి నడింపల్లి తదితర గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. ఆయన ను స్థానిక ప్రజలు పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం పూలమాలవేసి ఘనంగా ఆశీర్వదిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వస్పందన లభించింది అని తెలిపారు. మసీదు పల్లిలో యాదవులు చంచల బాబు యాదవ్ కు గొర్రె పిల్లను బహుకరించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అన్నారు . రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తేనే పేద వర్గాలకు అన్ని రంగాలలో మేలు జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ,ఉదయగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న యాదవ్ మాజీ ఎంపీటీసీ రమణయ్య యాదవ్ మహిళా నాయకురాలు కాకర్ల రుక్మిణి కృష్ణారెడ్డి లక్ష్మయ్య భాస్కర్ రెడ్డి కాకు వెంకటేశ్వర్లు రమణారెడ్డి మాలకొండయ్య బాలకృష్ణ యాదవ్ మా భాష కాంతారావు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు కాకర్లకు బ్రహ్మ రథం..!









- ప్రజాసేవ కై వచ్చాను ఆశీర్వదించండి..!
- లిక్కర్ మాఫియాను తరిమికొట్టండి..!
- ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!

**ఉదయగిరి/కొండాపురం, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

కొండాపురం మండలంలోని కుంకు వారి పాలెం రామానుజపురం కొమ్మి, కొమ్మి ఎస్సీ కాలనీ కొమ్మి ఎడబ్ల్యూ కాలనీ సత్యవేలు, ఎస్సీ కాలనీ తదితర గ్రామాలలో శుక్రవారం నాడు పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని మండల కన్వీనర్ మావెళ్లపల్లి ఓంకార్ తదితరులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పాల్గొన్నారు. పల్లె ప్రజలు కాకర్ల సురేష్ కు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ బ్యాండ్ మేళం మేళ తాళాలతో ఘనస్వాగతం పలికారు. భారీ ఎత్తున బాణా సంచాలు కాల్చారు. కాకర్ల సురేష్ ను గుర్రంపై సవారి చేస్తూ ప్రజలకు అభివాదం తెలుపుతూ ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ సమస్యలను కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రచార రథం పై నుండి టిడిపి సీనియర్ నాయకులు బోట్లగుంట హరిబాబు మాట్లాడుతూ సోమశిల కావలి హై లెవెల్ కాలువ కుంకు వారి పాలెం గ్రామ సమీపం నుండి వెళ్తున్నప్పటికీ చెరువులోకి నీరు రావడం లేదన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరుకు నీటిని రప్పిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువుకు నీటిని తెప్పిస్తానని కాకర్ల సురేష్ హామీ ఇచ్చారు. అనంతరం కాకర్ల సురేష్ మాట్లాడుతూ 2018లో యువ నాయకుడు నారా లోకేష్ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించాలన్న లక్ష్యంతో చిత్తూరు జిల్లా కుప్పంలో మండల కేంద్రంలో మదర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి దాని ద్వారా ఆ మండలంలోని అన్ని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్లకు నీటిని సరఫరా చేసి రెండు రూపాయలకే క్యాన్ వాటర్ అందించేందుకు పథకం ప్రవేశపెట్టి విజయవంతం చేశారన్నారు. తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అదే తరహాలో మదర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి 90 శాతం పూర్తి చేశారన్నారు. మిగిలిన 10 శాతం కూడా వైసిపి ప్రభుత్వం పూర్తి చేయకుండా, ఆ వ్యవస్థను శిథిలా వ్యవస్థకు చేర్చారన్నారు. అటువంటి దౌర్భాగ్యం రాష్ట్రానికి పట్టిందని తెలిపారు. నియోజకవర్గంలో కూడా ఎనిమిది మండలాల్లో ఇదే పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాలలో దిష్టిబొమ్మలా మినరల్ వాటర్ ప్లాంట్ పాయింట్ లు దర్శనమిస్తున్నాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి గ్రామానికి సురక్షిత మంచినీటిని అందిస్తానని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా రెండుసార్లు మాత్రమే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో అధికారంలోకి వచ్చిందని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మిగిలిన సమయంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజాసేవ చేసేందుకై వెల్లలు దాటి వచ్చానని మీరు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని సిరుల గిరిగా చేస్తానన్నారు. ప్రతి కుటుంబానికి ఖర్చులు పెరిగిపోయాయని ఒకరి సంపాదన సరిపోదు అన్నారు. అందుచేత మహిళలకు ఆర్థిక స్వాతంత్రం తీసుకువస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రూపొందించిన కలలకు రెక్కలు డాట్ కామ్ లో ఇప్పటికే 70 వేల మంది అప్లికేషన్ చేసుకున్నారన్నారు. ఇంటర్ డిగ్రీ పూర్తి చేసుకున్న వారు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వలసలు నివారిస్తానని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. వైసీపీ ప్రభుత్వంలో లిక్కర్ మాఫియా ద్వారా వేల కోట్లు సంపాదిస్తూ పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. ఒక్కో వ్యక్తి ఐదు సంవత్సరాలు కాలంలో రెండు లక్షల 50 వేలు నష్టపోయారని తెలిపారు. కనుక జిల్లా ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా అపర భగీరథుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారని ఆయన గుర్తు సైకిల్ అని తెలిపారు. అదేవిధంగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ అనే నేను పోటీ చేస్తున్నానని నా గుర్తు కూడా సైకిల్ అని తెలిపారు. మీ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. గ్రామ నాయకులు గజమాలతో శాలువాలతో కాకర్ల సురేష్ ని ఘనంగా సన్మానించారు. ముందుగా మహాలక్ష్మమ్మ ఆలయంలో కాకర్ల సురేష్ , ప్రవీణ దంపతులు,కాకర్ల సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మావిళ్ళపల్లి ఓంకార్ జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి వెంకటాద్రి కొండాపురం ఇంచార్జ్ కామేపల్లి సుబ్బారావు మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు గంజాం రాఘవేంద్ర వల్లూరు వెంకటేశ్వర్లు చాగంటి కృష్ణ గంటా నరసింహులు పోలినేని రమేష్ వేములపాటి మణి హరిబాబు గోపిశెట్టి విజయ గద్దె రాగయ్య ఎం త్రిమూర్తి ఆకుల వెంకట్ తిరుమల వాసు వెంకటేశ్వర్లు కృష్ణ కరేటి మాధవ సుబ్రహ్మణ్యం కే రోశి రెడ్డి కార్యం చైతన్య హేమంత్ పి శ్రీనివాసులు చెరుకూరి శేషయ్య చెరుకూరు సురేష్ బాదుల్లా కుంకు రామచంద్రయ్య రామ్మోహన్ అల్లిక మధు జనసేన అధ్యక్షులు ఆకుల వెంకట్ మొగల పెద్దకాసం ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు కావలి గోపి పాలమాలాద్రి వింజమూరు శ్రీనివాసులు గద్దె రాఘవయ్య మాలిపాటి మల్లికార్జున మాలకొండయ్య వీ బ్రహ్మయ్య గంటా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాకర్ల సురేష్ తొలి నామినేషన్ స్వీకరణ..!

**ఇక మిగిలింది విజయమే..!**



**ఉదయగిరి, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ అట్టహాసంగా దాఖలు చేసిన నామినేషన్ ను ఆర్వో రాజా రమేష్ స్వీకరించినట్లు ఆయన తెలిపారు. మొత్తం కాకర్ల సురేష్ నాలుగు నామినేషన్ సెట్స్ దాఖలు చేయగా మూటిని తిరస్కరించి, మొట్టమొదట వేసిన నామినేషన్ స్వీకరించారు. కాకర్ల ట్రస్టును ఏర్పాటు చేసి విజయ పదంలో నడిపించి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పడి యువ నాయకుడు లోకేష్ బాబు ఆశీస్సులతో తెలుగుదేశం టికెట్ తెచ్చుకున్న కాకర్ల, తొలి నామినేషన్ ఆమోదించబడింది. అన్నిట ముందున్న కాకర్ల సురేష్ విజయానికి 42 రోజుల దూరంలో ఉన్నారు. అన్నిటా విజేయుడుగా నిలిచిన కాకర్ల సురేష్. ఆయన విజయాన్ని ఎవరు ఆపలేరు స్థానిక ప్రజలు అంటున్నారు.

# ఉత్తర కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

**ఇద్దరు ఉగ్రవాదలు హతం**

**బారాముల్లా :** ఉత్తర కాశ్మీర్ లో ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తర కాశ్మీర్ లోని బారాముల్లా జిల్లాలోని నౌపోరా సోపోర్ ప్రాంతంలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఎన్ కౌంటర్ జరిగిన నేపథ్యంలో అక్కడ ప్రవేశ మరియు నిష్క్రమణ పాయింట్లను మూసివేశారు. అదేవిధంగా మొబైల్ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శక్తివంతమైన లైట్లను ఏర్పాటు చేయడంతో ఉగ్రవాదులు పారిపోకుండా నిరోధించేందుకు దోహదపడ్డాయి. ఎన్ కౌంటర్ కు సంబంధించి సీనియర్ పోలీస్ అధికారి స్పందిస్తూ.. నౌపోరా సోపోర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని, వారి గుర్తింపు ఇంకా వెల్లడికాలేదని ఆయన తెలిపారు. అయితే, ఎన్ కౌంటర్ ఇంకా కొనసాగుతోంది. గురువారం సాయంత్రం పెద్ద ఎత్తున ఎదురుకాల్పులు జరిగాయి. దీంతో ముగ్గురు వ్యక్తులు.. ఇద్దరు సైనికులు, ఒక పౌరుడు గాయపడ్డారు.

# అవ్వ తాతల ఆశీర్వాదం అందుకుంటున్న కాకర్ల ప్రవీణ..!

- సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి తెలుగుదేశాన్ని గెలిపించండి..!
- వరికుంటపాడు మండలంలో కాకర్ల ప్రవీణ విస్తృత ప్రచారం..!



**ఉదయగిరి/వరికుంటపాడు, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలం లోని గణేశ్వరపురం, రొంపిదొడ్ల నరసింహపురం, తో పాటు పలు గ్రామాలలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ విస్తృత ప్రచారం నిర్వహించారు. అవ్వ తాతల వద్దకు వెళ్లి ఆశీర్వాదాలు అందుకుంటున్నారు. బొట్టు పెట్టి మరి తమ భర్తను గెలిపించమని విజ్ఞప్తి చేస్తున్నారు. అక్షింతలు ఇచ్చి ఆశీర్వాదాలు అందుకుంటున్నారు. కాకర్ల ప్రవీణ ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది. ఎక్కడికి వెళ్ళినా అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. ప్రజా సేవకులు కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను గెలిపిస్తామని ముక్తకంఠంతో తెలుపుతున్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆమె తెలుపుతున్నారు. అదేవిధంగా విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని పురిటిగడ్డ పై మమకారంతో గత రెండు సంవత్సరాలుగా కాకర్ల ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ప్రజల ముంగిట ఉంచి ఎంతోమంది అభాగ్యులను ఆదుకొని, విశేషమైన వైద్య సేవలు అందిస్తూ పేదల ఆకలి తీరుస్తున్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తమ భర్త కాకర్ల సురేష్ ని అదేవిధంగా జిల్లాలో 150 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఫ్లోరైడ్ సమస్యను పారదోలిన నెల్లూరు ఎంపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. రెండు ఓట్లను సైకిల్ గుర్తుకు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవడంతోపాటు నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే సంక్షేమం అభివృద్ధి తో పాటు పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పేరం సుధాకర్ రెడ్డి బి వెంకటేశ్వర రెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామ నాయకులు జనసైనికులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనం, విపిఆర్‌ల రాకలతో కిక్కిరిసిన దర్గా సెంటర్

- పసుపుమయం మయిన వీధులు
- స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వచ్చి అబిమాన్ని చాటుకున్న టిడిపి నాయకులు



**ఏ ఎస్ పేట, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

నిన్న ఏఎస్ పేటలో జరిగి టిడిపి ఎన్నికల ప్రచారం అట్టహాసంగా జరిగింది. నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామంలోని మెయిన్ బజార్ నుండి దర్గా సెంటర్ మీదుగా కొనసాగిన టిడిపి నేతల ప్రచార యాత్ర గండు వారి పల్లి వరకు కొనసాగింది.సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఇద్దరి గెలించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు టిడిపి అభిమానులు కార్యకర్తలు ఆనం అభిమానులు వీ పి ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం

**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా రూరల్ లోని మల్లారం అటవీప్రాంతానికి సమీపంలో గల కొత్తపేట శివారులో గత అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. 30 మంది ప్రయాణికులతో వెళ్తున్న డీసీఎం బోల్తా పడింది. వర్ని మండలం బడాపహాడ్ కు చెందిన 30 మందిలో.. ఇద్దరు మరణించారు. ఒక వ్యక్తి ప్రమాద స్థలంలోనే మరణించగా.. మరొక మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన 15 మంది జీజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురికి తీవ్రగాయాలవ్వగా ఇద్దరికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ వెల్లడించారు. కాగా.. క్షతగాత్రులలో మహిళలు, చిన్నారులు అధికంగా ఉన్నారు. వీరంతా కమ్మర్ పల్లి మండలానికి చెందిన వారుగా పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండల కేంద్రంలో టిడిపి కార్యాలయం ప్రారంభం..!









- మండల నాయకత్వం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కాకర్ల సురేఖ

**ఉదయగిరి/సీతారాంపురం, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని సీతారాంపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని మండల నాయకత్వం ఆధ్వర్యంలో కాకర్ల సురేఖ శుక్రవారం నాడు ప్రారంభించారు. బాణా సంచాలు కాల్పులతో మంగళ వాయిద్యాలు పూల వర్షంతో కాకర్ల సురేఖకు మండల నాయకత్వం ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాబును మళ్ళీ రప్పిద్దాం కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ కలిసికట్టుగా జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలను కలుపుకొని తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. అందరికీ పార్టీ సుప్రీమ్ అని పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ముందుకు పోవాలన్నారు. ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు,క్లస్టర్ ఇంచార్జ్ వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ మండల నాయకురాలు చింతల కళావతి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కలివేల జ్యోతి ఎంపీటీసీ సభ్యురాలు తమ్మిశెట్టి వెంకట సుబ్బమ్మ ,సర్పంచ్ గాజులపల్లి భారతి మహిళ నాయకురాలు ఇంర్ల రక్షణ సీనియర్ నాయకులు చెన్నకేశవులు చంద్రారెడ్డి, అదయ్య, ఎం వెంకటసుబ్బయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, రాజా,నల్లి రామయ్య యువ నాయకులు ప్రవీన్, రఘు, రాజేష్, కిరణ్ కన్నా,జన సైనికులు నియోజకవర్గ కోఆర్డినేటర్ భోగినేని కాశీ రావు, రవీంద్ర,పాలిశెట్టి శ్రీనివాసులు బిజెపి నాయకుల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి పార్టీ తెలుగుదేశం









- 24 వేల కిలోమీటర్లు రోడ్లు వేసిన ఘనత చంద్రబాబుది..!
- తెలుగుదేశం అధికారంలోకి రాగానే బీసీ కాలనీకి రోడ్డు ఏర్పాటు చేస్తా..!
- సాయి పేట పంచాయతీ బీసీ కాలనీలో ఇంటింటి ప్రచారంలో మాజీ జడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు..!

**ఉదయగిరి/కొండాపురం, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

పేదల పక్షపాతి పార్టీ తెలుగుదేశం అని, స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎనిమిది నెలల కాలంలో అధికారం చేపట్టి అధికారం వచ్చిన వెంటనే రెండు రూపాయలు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదలి ఆకలి తీర్చిన ఏకైక ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేదల పక్షపాతిగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు పేర్కొన్నారు. కొండాపురం మండలం సాయి పేట పంచాయతీ మక్కినవారిపాలెం బీసీ కాలనీలో శుక్రవారం నాడు దామా మహేశ్వర రావు ఆధ్వర్యంలో మరియు మహిళా అధ్యక్షురాలు కుంకు జయలక్ష్మి గ్రామ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా దామా నాగేశ్వరరావు మాట్లాడుతూ 2014 నుండి 19 మధ్య కాలంలో 24 వేల కిలో మీటర్లు రోడ్లు వేసిన ఘనత చంద్రబాబుది అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మక్కినవారిపాలెం వరకు రోడ్డు వేశామని మిగతా రోడ్డు కూడా రేపు అధికారంలోకి రాగానే వేస్తామని తెలిపారు. టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో జిల్లా ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ పోటీ చేస్తున్నారని వారిద్దరి సైకిల్ గుర్తుపై మీ పవిత్రమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. అదే విధంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలతో పాటు, కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. బీసీ కాలనీవాసులు దామా మహేశ్వరరావుకు అపూర్వ స్వాగతం పలికారు. మేమంతా మీ వెంటేనంటూ, గ్రామమంతా తిరిగారు. జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, ఉదయగిరి ముద్దుబిడ్డ కాకర్ల సురేష్, అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం పార్లమెంటు స్థానానికి అర్హులు16 మంది అభ్యర్థులు !








- **వివిధ కారణాలతో 5 గురు నామినేషన్లు తిరస్కరణ.**
- **కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వెల్లడి**

**రామచంద్రపురం, ఏప్రిల్26(శ్రీచక్ర) :**

అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి నామినేషన్లు పరిశీన అనంతరం నామినేషన్లు దాఖలు చేసిన 21 మందిలో శుక్రవారం ఐదుగురు నామినేషన్లు తిరస్కరణకు గురి కాబడ్డాయని మిగిలిన 16 మంది నామినేషన్లు అంగీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. ఈమేరకు శుక్రవారం నామినేషన్లు పరిశీలన అనంతరం కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. నామినేషన్ అంగీకరించిన వారిలో గుర్తింపు పొందిన జాతీయ పార్టీలకు సంబంధించి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేసిన జంగా గౌతమ్, బహుజన సమాజ్ పార్టీ తరపున నామినేషన్ వేసిన యాళ్ల దొరబాబు, వైఎస్సార్సీపీ తరపున నామినేషన్ వేసిన రాపాక వర ప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ తరపున నామినేషన్ వేసిన గంటి హరీష్ మాధుర్ ఉన్నారన్నారు. గుర్తింపు పొందిన జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీలకు సంబంధించి తెలుగు నవ గర్జన పార్టీ తరపున కాట్రు నాగబాబు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున కాప కళ్యాణ్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున కృష్ణ మాత, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున గిడ్డి జ్ఞాన ప్రకాశరావు, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమొక్రటిక్ తరపున పాతూరు రమేష్, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ తరపున భూసిమ్ రమణమ్మ, జాతీయ జనసేన పార్టీ తరపున జిల్లెల్ల రమేష్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎడ్ల రాజేష్, జై భీమ్ రావు భారత్ పార్టీ తరపున యాలంగి రమేష్ నామినేషన్లు అంగీకరించారు. అదేవిధంగా ఇతర స్వతంత్ర అభ్యర్థులుకు సంబంధించి స్వతంత్ర అభ్యర్థిగా గుడే వెంకటేశ్వర్లు నామినేషన్, మరో స్వతంత్ర అభ్యర్థి మాకే డెవి ప్రసాద్ నామినేషన్, మరో స్వతంత్ర అభ్యర్థి వడ్డీ లలిత్ కుమార్ నామినేషన్లుకు అంగీకారం తెలిపారు

**తిరస్కరించిన నామినేషన్లు అభ్యర్థులు..**

నామినేషన్లు తిరస్కరించబడిన వారిలో వైఎస్సార్సీపీ తరపున నామినేషన్ వేసిన రాపాక వెంకట్రాం, తెలుగు దేశం తరపున నామినేషన్ వేసిన సునీల్ రాజ్ నక్కా, స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఇసుకపట్ల ఇమ్మానియేల్ కుమార్, మరో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కావూరి మధుసూదన్ రావు, మరొక స్వతంత్ర అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి కొండేటి ఉన్నారని తెలిపారు.

## రామచంద్రపురంలో 21మంది అభ్యర్థులకు 16 మందికే పోటీలో అర్హత!






- **రిటర్నింగ్ అధికారి సుధాసాగర్**

**రామచంద్రపురం, ఏప్రిల్26(శ్రీచక్ర) :**

రామచంద్రపురం నియోజకవర్గంలో నామినేషన్లు పరిశీలన అనంతరం నామినేషన్లు వేసిన 21మంది అభ్యర్థులకు గాను 16మంది అభ్యర్థులు పోటీ చేసేందుకు అర్హులైన నట్లు రామచంద్రపురం ఆర్డీవో రిటర్నింగ్ అధికారి ఎస్.సుధాసాగర్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో నామినేషన్ల పరిశీలన అనంతరం ఆమోదం పొందిన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.

**అమలాపురం నియోజకవర్గంలో..**

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 21 అభ్యర్థులు పోటీలో ఉండగా నామినేషన్ల పరిశీలన అనంతరం 18 మంది అభ్యర్థుల నామినేషన్ల ఆమోదం పొందగా ముగ్గురు నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.

**ముమ్మిడివరంలో..**

ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి మొత్తం 22 అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీల అనంతరం 17 మంది అభ్యర్థులు నామినేషన్లు ఆమోదం పొందాయని ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.

**కొత్తపేట నియోజకవర్గంలో..**

కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 18 మంది అభ్యర్థులు ఉండగా శుక్రవారం నిర్వహించిన నామినేషన్ల పరిశీల అనంతరం 14 అభ్యర్థులు ఆమోదం పొందాలని, నలుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.

**మండపేట నియోజకవర్గంలో..**

మండపేట అసెంబ్లీ నియోజకవ ర్గానికి సంబంధించి 16 మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీల అనంతరం 13 మంది అభ్యర్థుల ఆమోదం పొందారని ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.

**రామచంద్రపురం నియోజకవర్గంలో..**

రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి 21 మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీలన అనంతరం 16 మంది అభ్యర్థులు ఆమోదం పొందారని ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.

**రాజోలు నియోజకవర్గంలో..**

రాజోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 15 మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీలన అనంతరం 11 మంది అభ్యర్థుల ఆమోదం పొందాలని నలుగురు అభ్యర్థుల నామినేషన్ లో తిరస్కరించబడ్డాయి.

**పి.గన్నవరం నియోజకవర్గంలో..**

పి. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 17 మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీల అనంతరం 15 మంది అభ్యర్థులు ఆమోదం పొందారని ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.

# ముస్లిం మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం దారుణం

- **గూడూరు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహిద్దిన్**

**గూడూరు రూరల్, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో అమల్లో ఉన్నటువంటి ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లను ఎన్డీఏ కూటమి నాయకులు ఎత్తివేస్తాము అని తరచూ ప్రసంగాల్లో పత్రిక ప్రకటనల్లో చెబుతూ వస్తున్నారు. దీనిపై వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దిన్ శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఖండించారు ఈ మేరకు మగ్దూమ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకులు ముస్లిం రిజర్వేషన్లపై చేస్తున్న కుట్రపూరిత ద్వేషపూరిత ప్రచారం సరికాదని అన్నారు అప్పట్లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింల లో ఉన్న పేదరికాన్ని చూసి జస్టిస్ రంగనాథన్ మిశ్రా కమిషన్ మరియు కొన్ని సర్వేల ఆధారంగా దారిద్రానికి దిగువున ఉన్నటువంటి ముస్లింలను విద్య ఆరోగ్య వైద్య ఉపాధి పరం గా మేలు కలిగేలా నాలుగు శాతం రిజర్వేషన్ ని తీసుకు రావడం జరిగిందని అన్నారు ఈరోజు ముస్లింలపై విషం కక్కుతున్న బిజెపి ప్రకటనలు చేస్తూ ఉంటే దానికి తానాఅంటే తందానా అనే రీతిలో టిడిపి వాటి మిత్ర పక్షాలు కూడా వారిదారినే అనుసరిస్తూ ముస్లింలపై విషం కక్కుతున్నారు అని అన్నారు ఈ సందర్భంగా ముస్లిం సమాజం వీరిని కఠినంగా శిక్షించాలంటే మే 13న జరిగేటటువంటి ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులను అదేవిధంగా ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అప్పుడే ముస్లిం మైనారిటీలకు రక్షణ కలుగుతుందని ముస్లింలపై విషం కక్కే పార్టీలకు కూడా బుద్ధి చెప్పే వారవుతారని అన్నారు.



## వెలివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి!

- **పిడియస్‌యు జిల్లా నాయకులు సిద్దు**



**రామచంద్రపురం, ఏప్రిల్26(శ్రీచక్ర) :**

కుందూరు గ్రామంలో ఇళ్ళ రమణ కుటుంబాన్ని వెలి వేసిన వారు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కె.గంగవరం మండల తహసిల్దార్ వారికి వినతిపత్రం అందజేసారు. ఈమేరకు శుక్రవారం ఉమ్మడి జిల్లా ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు వి. భీమ శంకరం , పీ డీ ఏస్ యూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకుడు .బి.సిద్ధూ మాట్లాడుతూ కె .గంగవరం మండలం కుందూరు రైల్వే కాలనీలో కూలి పనులు చేస్తూ బతుకుతున్న ఇళ్ళ రమణ కుటుంబాన్ని అదే సామాజిక వర్గానికి చెందిన కుల పెద్దలు సంఘం నుండి వెలి వేశారని అన్నారు. కుందూరు రైల్వే కాలనీలో శెట్టిబలిజ కులస్తులు అందరూ కలిపి చందాలు వేసుకుని రామాలయం నిర్మించుకుంటున్నారని. ఇళ్ళ రమణ, తన భార్య రామాలయ నిర్మాణానికి శ్రమదానం చేసి, పాతిక వందల రూపాయలు చందాగా విరాళం ఇచ్చారని. శెట్టిబలిజ సంఘానికి పెద్దగా ఉన్న కాదా సత్యనారాయణ తో పెంకె వెంకటేశ్వరరావు, వనసాల రమణ ఈ ఇద్దరు కలిపి ఇళ్ళ రమణన్ని రామాలయం నిర్మాణ పనులుకు రాకుండా, గుడి దగ్గరికి రాకుండా చేయాలని చెప్పారని,శెట్టిబలిజ సంఘానికి పెద్ద అయినా కాదా సత్యనారాయణ ఇళ్ళ రమణతో మాట్లాడుతూ మీరు రామాలయం దగ్గరకు రాకూడదని, రామాలయం నిర్మాణ పనులకు రాకూడదని మీ కుటుంబాన్ని వెలి వేశామని చెప్పారని అన్నారు. ఈ సాంఘిక బహిష్కరణ సంఘటన జరిగి నెల రోజులు కావస్తున్నా జిల్లా అధికారులు, పోలీసు అధికారులు స్పందించలేదని అన్నారు. ఇళ్ళ రమణ కుటుంబాన్ని కక్షపూరితంగా, రాజకీయ కుట్రతో సాంఘిక బహిష్కరణ చేయడం దుర్మార్గమని అన్నారు. సభ్య సమాజం తల దించుకునే విధంగా సాంఘిక బహిష్కరణలు చేయడం సరి అయింది కాదని అన్నారు. జిల్లా పోలీసు అధికారులకు, ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేసి నెలరోజుల కావస్తున్న కనీసం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక బహిష్కరణ చేసిన శెట్టిబలిజ సంఘ పెద్ద కాదా సత్యనారాయణ, పెంకె వెంకటేశ్వరరావు, వనసాల రమణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇళ్ళ రమణ కుటుంబానికి రక్షణ కల్పించాలని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులనుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు ఉన్నతాధికారులను ఈసందర్భంగా డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమం లో ఇళ్ళ రమణ, నాగరాజు, కుమార్, స్వామి, శ్రీను తదిరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**గూడూరు రూరల్, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

ఆలయ సేవకులు,తిలక్ నగర్ ప్రజల సహకారంతో శ్రీ సీతా రాముల కళ్యాణం వైభవంగా జరిగింది.మల్లాం ప్రాంతానికి చెందిన గూడలి సుధీర్ స్వామి,అర్చకుల ఆధ్వర్యంలో కళ్యాణ కార్యక్రమం వేడుకగా జరిగింది.అనంతరం గూడూరు శ్రీ శివలలిత భరత నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో పిండి మల్లిక శిష్య బృందం భరత నాట్య కార్యక్రమం నిర్వహించారు.తిలక్ నగర్, ఇందిరానగర్,గాంధీ నగర్ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నృత్య గురువుకు ప్రోత్సాహకంగా గూడూరు పట్టణానికి చెందిన ప్రముఖ మొబైల్స్ వ్యాపార సంస్థ లక్కీ మొబైల్స్ అధినేత నవీన్ ప్రత్యేక బహుమతిని అందజేసారు. నృత్య విద్యార్థులకు జ్ఞాపికలను కటకం శంకర్ అందజేసారు.ఈ కార్యక్రమాల్లో సింహపురి విద్య సంస్థల వ్యవస్థాపకులు పానుగంటి సాయి సురేష్,శ్రీ సీతా రామాంజనేయ క్షేత్రం ధర్మకర్తలు ముంగర శ్రీధర్ నాయుడు,ఉడతా శరత్ యాదవ్,మద్దులూరు వెంకట సుబ్బరాజు(పెద్ద రాజు)బైన బోయిన కృష్ణయ్య,పద్మ,పూజారి నారాయణ శశి,కటకం శంకర్,ఉదయ్,నాగరాజు,శివ, మునీంద్రా తదితరులు పాల్గొన్నారు.



# 21 మంది వాలంటీర్లు రాజీనామా

**కోట, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు,కొక్కుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న వాలంటీర్లు రాజీనామా చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉత్తమ నెల్లూరు పంచాయతి కి చెందిన 10 మంది వాలింటిర్లు,కొక్కుపాడు పంచాయతీకు చెందిన 11 మంది వాలంటీర్లు ఎంపీడీవో శంకరయ్య కు రాజీనామా వినతి పత్రాలను అందజేశారు.

# పోలింగ్ కేంద్రాల తనిఖీ



**కోట, ఏప్రిల్ 26 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని చెందోడు పంచాయతీ,కోట పంచాయతీలోని 178,179 పోలింగ్ కేంద్రాలను శుక్రవారం కోట ఎంపీడీవో శంకరయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ త్వరలో రానున్న ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు కు ఎలాంటి అవాంతరాలు లేకుండా సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా నీటి వసతి,విద్యుత్ వసతి, టాయిలెట్స్, తదితర లాంటి వసతులు అన్ని సక్రమంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# శివభక్తురాలిగా తమన్నా



సంపత్ నంది కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఓదెల 2 . మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుందని తెలియజేశారు. ఓదెల ప్రపంచం నుండి శివశక్తికి సంబంధించిన ఎక్జయిటింగ్ న్యూస్ రాబోతుందని ప్రకటించారని తెలిసిందే. తాజాగా తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ..మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఓదెల 2 సెకండ్ షెడ్యూల్ షూట్ మొదలైంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

# సారథిలో డాల్బీ మిక్సింగ్ స్టూడియో

హైదరాబాద్ కీర్తిలో మరో అద్భుతం చోటుచేసుకోబోతోంది. విజువల్ రంగంలో ఓ వండర్ ఆవిష్కృతం కాబోతున్నది. హైదరాబాద్‌లోని శ్రీ సారథి స్టూడియోలో సాంకేతికంగా సరికొత్త హంగులతో ఏర్పాటు చేసిన డాల్బీ మిక్సింగ్ స్టూడియో ఈ రోజు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైంది. ప్రస్తుతానికి ఈ స్టూడియోను ప్రభాస్ కల్కి సినిమా కోసం ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమానికి కీరవాణి, నిర్మాతలు కె.ఎల్ నారాయణ, దామోదర ప్రసాద్ , కె.ఎస్ రామారావు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారంభించారు.






# అంచనాలను తలకిందులు చేసిన రత్నం

**కథాకథనలో కానరాని సీక్వెన్స్**

దర్శకుడు హరి సినిమా అనగానే యాక్షన్ ప్రియులు ఉత్సాహంగా ఎదురు చూస్తుంటారు. 'సింగం' సినిమాలతో ఆయన చూపించిన ప్రభావం అలాంటిది. విశాల్‌తో ఆయన చేసిన 'భరణి', 'పూజ' సినిమాలు కూడా మంచి విజయాల్ని సొంతం చేసుకున్నాయి. కొంత విరామం తర్వాత ఈ కలయికలో రూపుదిద్దుకున్న చిత్రమే.. 'రత్నం'. ప్రేక్షకుల్లో మంచి అంచనాల్ని సృష్టించి... ప్రచార చిత్రాలతో ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా విడుదల అయ్యింది. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దుల్లో సాగే కథ ఇది. లక్ష్యం కోసం హత్యలు చేయడానికైనా వెనకాడని యువకుడు రత్నం (విశాల్). తాను మావయ్య అని పిలుచుకునే ఎమ్మెల్యే పన్నీర్‌స్వామి(సముద్రఖని) అండతో అప్పుడప్పుడూ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటూ పనులు చక్కబెడుతుంటాడు. పోలీసులకి సగం సమస్యల్ని తగ్గిస్తుంటాడు. ఎమ్మెల్యేకి కుడి భుజంలాంటి రత్నం జీవితంలో ఎన్నో కల్లోలాలు. చిన్నప్పుడే తల్లి రంగనాయకి పోలీస్‌స్టేషన్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటుంది. అతని బాల్యం కొంతకాలం జైల్లో గడుస్తుంది. అలాంటి రత్నం జీవితంలోకి మల్లిక (ప్రియభవానీ శంకర్) వచ్చాక కొత్త పరిణామాలు చోటు చేసుకుంటాయి. తమిళనాడులోని తిరుత్తణిని అడ్డాగా చేసుకుని ఎన్నెన్నో అరాచకాలకు పాల్పడుతుంటారు లింగం బ్రదర్స్ (మురళీశర్మ, హరీష్ పేరడి). వాళ్లే మల్లికపై హత్యాయత్నం చేయగా, రత్నం కాపాడతాడు. ఇంతకీ మల్లిక ఎవరు?ఆమెని లింగం బ్రదర్స్ చంపాలనుకోవడానికి కారణం ఏమిటి?మల్లికని కాపాడేందుకు రత్నం ఏం చేశాడు? అసలు రత్నం తల్లి రంగనాయకి పోలీస్‌స్టేషన్‌లో ఎందుకు ఆత్మహత్య చేసుకుందన్నదే కథ. హరి సినిమా అంటేనే ఫక్తు మాస్ కథ, వీరోచితమైన పోరాటాలు, పరుగులు పెట్టే సన్నివేశాలే గుర్తొస్తాయి. ఇక విశాల్‌తో ఆయన జట్టు కట్టారంటే ఆ కథ, కథనాలు ఎలా ఉంటాయో ప్రేక్షకులు ముందే ఓ అంచనాకొస్తారు. ఆ ఇద్దరి కలయికలో ఇదివరకు వచ్చిన సినిమాలు అలాంటివి. అదే టెంప్లేట్‌తో సాగే కథతోనే... మాస్, యాక్షన్, సెంటిమెంట్ అంశాల్ని ఇంకాస్త అప్‌గ్రేడ్ చేస్తూ ఈ సినిమాని మలిచారు దర్శకుడు హరి. 90వ దశకంతో కథని మొదలుపెడుతూ, ఆరంభ సన్నివేశాలతో పాత్రల్ని పరిచయం చేశారు. ఆ పని పూర్తయ్యాక అసలు సిసలు హరి మార్క్ సన్నివేశాలు షురూ అవుతాయి. (ఖీజీబిరనిజీప పనీలతి। స।లతి।లి) ఛేజింగ్‌లు, యాక్షన్ ఘట్టాలతో సన్నివేశాలు పరుగులు పెడతాయి. మల్లిక పాత్ర పరిచయం, ఆమెపై హత్యాయత్నంతో కథలో మలుపులు చోటు చేసుకుంటాయి. లింగం బ్రదర్స్ అరాచకాలు, మెడికల్ కాలేజీ వ్యవహారమంతా సాదాసీదాగా పాత సినిమాల్నే గుర్తు చేసినా, విరామం తర్వాత కథలో చోటు చేసుకునే మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. అయితే అవేవీ వాస్తవానికి దగ్గరగా అనిపించవు. సినిమాలో ఓ చోట కథానాయకుడితో సముద్రఖని 'కలలో కూడా ఊహించలేనివి నీ జీవితంలో జరిగాయి' అంటాడు. ఆ మాటకి తగ్గట్టుగానే ఈ కథ ఎక్కడా సహజంగా అనిపించదు. ఏ పాత్రతోనూ సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని పరిస్థితి. కథలో మలుపుల పేరిట బలవంతంగా సన్నివేశాలు రాసినట్టు అనిపిస్తుందే తప్ప, వాస్తవానికి దగ్గరగా ఉన్నట్టు అనిపించదు. కథ ముగుస్తుందనుకున్న ప్రతిసారీ మరో అంకం మొదలవుతుంది. ఇదంతా సాగదీత వ్యవహారమే. హీరో, హీరోయిన్ మధ్య బంధాన్ని ఆవిష్కరించిన తీరు కొత్తగానే ఉన్నా అవి ప్రేక్షకుడికి ఆమోదయోగ్యం అనిపించదు. ద్వితీయార్థంలో హీరో తల్లి నేపథ్యంలో వచ్చే ఎపిసోడ్, ఓ బ్రాహ్మణ కుటుంబంతో ముడిపెట్టిన విధానం సెంటిమెంట్ పరంగా ఆకట్టుకుంటుంది. పతాక సన్నివేశాలు పర్వాలేదనిపిస్తాయి. కాలం చెల్లిన కథకి, బలవంతంగా కొన్ని మలుపుల్ని జోడించి తీసిన సినిమా ఇది. అసలు కథ కంటే యాక్షన్ హంగామానే ఎక్కువ.

# మమ్ముట్టి నటన అద్భుతం: విద్యాబాలన్





మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన 'కాదల్.. ది కోర్' ను ఉద్దేశించి నటి విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రం తనకెంతో నచ్చిందన్నారు. 'ఈ మధ్యకాలంలో నేను ఎక్కువగా మలయాళీ చిత్రాలు చూస్తున్నా. మోహన్‌లాల్ సినిమాలంటే నాకెంతో ఇష్టం. ఆయన చిత్రాల్లో కామెడీ టైమింగ్ బాగుంటుంది. ఇటీవల నేను మమ్ముట్టి యాక్ట్ చేసిన 'కాదల్ ది కోర్' చూశా. ఆయన అద్భుతంగా నటించారు. సినిమా చూసిన తర్వాత దుల్కర్ సల్మాన్‌కు మెసేజ్ పంపించా. ఆ సినిమా నాకెంతో నచ్చిందని చెప్పా. నా సందేశాన్ని మమ్ముట్టికి చేరవేయమన్నా. బాలీవుడ్‌లో ఎంతోమంది స్టార్ హీరోలు ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ ఇలాంటి చిత్రంలో యాక్ట్ చేయడానికి ఎవరూ ఆసక్తి చూపించరు' అని అన్నారు. అనంతరం ఆమె 'డర్టీ పిక్చర్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'స్మోకింగ్ ఎలా చేయాలో నాకు తెలుసు. కానీ ఎప్పుడూ దాని జోలికి వెళ్లలేదు. 'డర్టీ పిక్చర్' తర్వాత స్మోకింగ్ అలవాటుగా మారింది. కొన్ని రోజులపాటు దానిని కొనసాగించా. దానివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని అర్థమైంది. దాంతో దానిని దూరం పెట్టా' అని చెప్పారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**